18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 9 నవంబర్ 2024 | పేజీలు 9

# శ్రీవారి ఆలయంలో పుష్పయాగానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ





## గోకులం షెడ్ల నిర్మాణంలో

# జియో ట్యాగింగ్ తప్పనిసరి

**పనులు పూర్తయిన చోట బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేయండి**
**కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గోకులం షెడ్ల నిర్మాణంలో వెటర్నరీ అసిస్టెంట్లు ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ద్వామా, పశుసంవర్ధక శాఖ ఏడి, ఏపిఓలు, వెటర్నరీ డాక్టర్‌లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా గోకులం షెడ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ ద్వామా పీడీ రవి కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్‌తో కలసి ఏడిలు, ఏపిఓలతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,327 గోకులం షెడ్లు మంజూరయ్యాయని, ఇందులో 1,911కు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, 1377కు జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 460పనులు గ్రౌండింగ్ అయ్యాయన్నారు. పనులు మంజూరైన చోట టెక్నికల్ శాంక్షన్ వచ్చిన వెంటనే జియో ట్యాగింగ్ తప్పనిసరిగా చేసి పనులుప్రారంభించాలని సూచించారు. పాడి రైతులు గోకుల షెడ్లను నిర్మించుకునేలా పశు సంవర్ధక శాఖ సహాయకులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచే విషయంలో ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. మండలం వారీగా మంజూరైన పనులలో ప్రారంభించని పనులకు గల కారణాన్ని ఏడిలు,

మిగతా 2లో

## విచ్చలవిడిగా

# అక్రమ కట్టడాలు

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**
**అక్రమ కట్టడాలను సక్రమం చేస్తుందెవరు..?**



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ పాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి పెచ్చుమీరిందా.. అక్కడి సిబ్బంది, అధికారుల అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. నాయుడుపేట పట్టణంలో వెలుస్తున్న అనధికారిక నిర్మాణాలను చూస్తుంటే అవుననేచెప్పాలి. నాయుడుపేట పట్టణంలో పరిధిలో దాదాపు విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు జరుగుతున్న వారిని అడ్డుకునే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వనిబంధనలను పాతర వేసే విధంగా చిన్నచిన్న ప్లాట్‌లలో భారీ కట్టడాలను ప్రమాదకరంగా నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా నాయుడుపేట మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇష్టరాజ్యాంగ ఎటువంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా అక్రమంగా పెంట్ హౌస్‌లు, సెల్లార్లను నిర్మిస్తూ సక్రమంగా మార్చు కుంటున్నారు. మరి వీరికి అధికారులు అండో లేక స్థానిక ప్రజాప్రతి నిధుల అండో తెలియదు గానీ రెండు అంతస్తుల పర్మిషన్లతో నాలుగు అంతస్తులు యథేచ్ఛగా నిర్మిస్తున్నా, ఏఒక్క అక్రమ కట్టడంపై చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు. నాయుడుపేట పట్టణంలో కంటికి కనబడేలా ఎదేచ్ఛగా అక్రమంతస్తులు నిర్మిస్తున్న అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అధికారుల్లో కొంత మంది

మిగతా 2లో

## గ(ఘ)నులు వదలి

# యార్డ్ యజమానులపై జులుమేల..!

**అధికారులపై విమర్శలు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** మైనింగ్ అధికారుల వ్యవహార శైలి ఘ(గ)నులను వదిలిపెట్టి అక్కడ కొనుగోలు చేసి వ్యాపారం చేసే చిన్న చేపలపై ప్రతాపం చూపడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డివిజన్ పరిధిలోని చిల్లకూరు, కోట మండలాల పరిధిలో సిలికా ఖనిజసంపద విస్తారంగా లభిస్తుంది. ఈ పరిధిలో 76సిలికా గనులు విస్తరించి ఉండగా ఆ గనులను అనుసరించి వందలాదిమంది చిన్నవ్యాపారులు యార్డ్‌లు నిర్వహించుకుంటూ వ్యాపారం చేస్తుంటారు. ఈ చిరువ్యాపారులందరూ గనుల యజమానుల వద్ద పెద్ద మొత్తంలో నగదు చెల్లింపులు జరిపి సిలికా ఖనిజం కొనుగోలు చేసుకుని తమ వ్యాపారాలు నిర్వహించుంటారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న గనుల యజమానుల నుంచి నిర్ధిష్ట మొత్తంచెల్లించి ఖనిజం

మిగతా 2లో

# ధర్మగిరి సందర్శించిన టీటీడీ ఛైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం శుక్రవారం సాయంత్రం టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ బిఆర్.నాయుడు సందర్శించారు. ధర్మగిరికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని టీటీడీ ఛైర్మన్‌కు వేదమంత్రోచ్చారణలునడుమ వేదాశీర్వచనం నిర్వహించి సంప్రదాయ పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో బీఆర్.నాయుడు మాట్లాడారు. విద్యార్థులందరూ తమ కోర్సులలో నైపుణ్యం సాధించి సనాతన ధర్మాన్ని ప్రబోధించాలని కోరారు. ఏదైనా సమస్యలను తాము పరిష్కరిస్తామని, మరోసారి విద్యార్థులందరిని కలుస్తానన్నారు. సనాతన ధర్మాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళాలన్నదే తమ ఉదాత్తమైన సంకల్పమని ఆయన పేర్కొన్నారు. తొలుత ధర్మగిరి ప్రధానోపాధ్యాయులు తిరుమలలో వైదిక సంస్థ ఆవిర్భావం, ప్రాభవం గురించి టీటీడీ ఛైర్మన్‌కి వివరించారు. ప్రత్యేక అధికారి ధర్మగిరి విజయలక్ష్మి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ నిర్మాణాలకు వంత పాడుతూ, అక్రమ కట్టడాలను,ఎలా సక్రమం చేసుకోవాలో కూడా ఐడియాలు ఇస్తున్నారు అంటే వారు ఏ స్థాయిలో అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారో అర్థమవుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు నాయుడుపేట పట్టణం పై దృష్టి సారించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను అడ్డుకోకపోతే, నాయుడుపేట పట్టణంలో పుట్టగొడుగుల రాబోయే రోజుల్లో మరెన్నో నిర్మాణాలు జరిగే అవకాశం ఉంది అని నాయుడుపేట పుర ప్రజలు భావిస్తున్నారు.

## గోకులం షెడ్‌ల నిర్మాణంలో జియో ట్యాగింగ్ తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

ఏపిఓలు సమీక్షించాలన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వీటి పురోగతిని సమీక్షించాలన్నారు. ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని, వారానికి ప్రతి మండలంలో 10 నుండి 15 షెడ్ ల వరకు గ్రౌండింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వంద శాతం టెక్నికల్ శాంక్షన్, జియో ట్యాగింగ్ చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. భౌతికంగా పనులు పూర్తి అయిన చోట అందుకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారము గోకులం షెడ్ల నిర్మాణం జరగాలన్నారు. మండలాల వారీగా మంజూరైన గోకులం షెడ్‌లలో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.

## ఓటర్ల జాబితాపై రెండు రోజులు ప్రత్యేక డ్రైవ్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితా యొక్క పత్రిక సంక్షిప్త సవరణ 2025లో భాగంగా భారత ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ఆదేశాల ఆదేశాను సారం మేరకు 9, 10 తేదీల్లో స్పెషల్ క్యాంపియన్ డేస్ ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్వహించ బడును అందరూ బిఎల్‌ఓలు ఎస్ఎస్ఆర్ 2025 ముసాయిద ఓటర్ల జాబితో, 6,7,8తో వారి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండుదురు. ప్రజలు ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు తొలగింప సవరణ కోసం దరఖాస్తులు సమర్పించుకోవచ్చును. తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓల సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ భగవతి, డిప్యూటీ తహసీల్దార్ త్యాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు గేట్ కళాశాలలో ఎంబీఏ, ఎంసిఏ ప్రైవేట్ పరీక్ష

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో చేరేందుకు ఈనెల 9 తేదీన శనివారం తిరుపతిలోని గేట్ డిగ్రీ కళాశాల భవానీ నగర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. రాసేందుకు వచ్చే విద్యార్థులు రూపాయలు 500 పరీక్షా ఫీజులు చెల్లించాలని చెప్పారు. విద్యార్హత పత్రాలతో తాత్కల్ పద్ధతిలో రూపాయలు 1500 చెల్లించి పరీక్ష కేంద్రం వద్ద నేరుగా పరీక్ష రాసే అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఎంబీఏ కోర్సులు చేరే విద్యార్థులకు డిగ్రీలో 45 శాతం నుంచి 50శాతం లోపు మార్కులు రావాలన్నారు. ఎంసీఏ కోర్సుకు డిగ్రీలో గణితం చదివిన వారికి అవకాశం ఉందన్నారు. పరీక్షా ఫీజులు చెల్లించిన వాళ్లంతా **http://anucde.info** వెబ్సైట్ నుంచి హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ కింది 6302336171, 9000490820 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్డీఏదే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలలో క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ పెంచి వారికి అవకాశం కల్పించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వాని దేనిని టిడిపి సీనియర్ నాయకులు పాటకం వెంకటేష్ తెలియజేశారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడును ఆయన పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారామ్‌కు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నూతనంగా నియమించిన పాలకమండలిలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమితులైన శాంతారామ్ నరసింహ యాదవ్ ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం నరసింహ యాదవ్ నివాసానికి చేరుకున్న శాంతారామ్ ను ఘనంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ బీసీలకు అత్యంత ప్రాధాన్యతతో సముచిత స్థానాన్ని ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీసెల్ తిరుపతి పార్లమెంట్‌అధ్యక్షులు రుద్రకోటి సదా శివం, పార్లమెంటు కార్యదర్శి చేజర్ల మనోహరాచారి జిల్లా మీడియా కోఆర్డినేటర్ చింత చెంగయ్య, పసుపులేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# గ(ఘ)నులు వదలి యార్డ్ యజమానులపై జులుమేల!

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు చేస్తుంటారు. అక్కడ నుంచి యార్డుల్లో సిలికా ఖనిజం పరిశ్రమాలకు అవసరమైన విధంగా శుద్ధి చేసి సరఫరా చేస్తుంటారు. ఇక్కడ ప్రభుత్వానికి మైనింగ్ శాఖకు ఎటువంటి ఇబ్బందులు లేక పోయినా వీరి ప్రతాపం అంతా చిన్న వ్యారులైన యార్డు యజమానులపైనే చూపుతున్నారు. గనులు యజమానులు పెద్ద అక్రమాలకు పాల్పడుతున్నా కన్నెత్తి చూడని మైనింగ్ అధికారులు యార్డుల్లో ఎదో కుంభకోణాలు ఉన్నట్లు అక్కడే నాలుగు నెలలుగా తిరుగుతూ కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో వ్యాపారాలు నిలిచి పోయి ఇటు వ్యాపారులు అటు వారిని నమ్ముకుని ఉపాధి పొందుతున్న వదంలాది కుటుంబాల కార్మికులు వీధిన పడ్డారు. గూడూరు చుట్టు పక్కల చిన్న పట్టణాలు, ఆర్థిక సంస్థలు, ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే సంస్థలపైనా ఈ ప్రభావం పడుతోంది. గనులతో సంబంధం లేని యార్డుల్లో ఏం అవకతవకలు జరిగాయని మూనింగ్ అధికారులు జల్లెడ పడుతున్నారో అర్థం కాని పరిస్థితి. గనులు లీజు పొందిన వ్యాపారులు తమ గనుల్లో గంటెడు మట్టి ఎత్తకుండా ప్రభుత్వ భూములు, పేదలకు ఇచ్చిన భూముల్లో సిలికా ఖనిజం తవ్వుతున్నా పట్టని మైనింగ్ అధికారులకు ఇక్కడ ఏమి చూపుతున్నారు.? పర్మిట్లు ఒకచోట మట్టి ఒక చోట ఎత్తిన గనుల యజమానులపై చర్యలు తీసుకోకుండా వారి సిలికా ఖనిజం కొనుగోలు చేసిన వ్యాపారులపైనా ప్రతాపం..? సిలికా గనుల వద్ద సిసి కెమెరాలు సాంకేతిక పరికరాలు వినియోగించి అక్రమాలు వెలికి తీయాల్సిన మైనింగ్ అధికారులు యార్డుల వద్ద సిసి కెమెరాలు పెట్టించి ఏం ఉద్ధరిస్తారిని ప్రశ్నిస్తున్నారు. అసలే మూలిగే నక్కపై తాటి పండు పడిన చందాన వ్యాపారాలు లేక చితికల పడిన యార్డుల యజమానులు సిసి కెమెరాలతో ఆర్థిక భారం మరింత పెరిగి వ్యాపారాలు చాలించాలన్న ఆలోచనలో ఉన్నారు.

ఇకనైనా మైంనింగ్ అధి,కారులు యార్డుల్లోని సిలికా నిల్వలను విక్రయాలు చేసుకునేందుకు నానా అడ్డంకులు చూపకుండా ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉంది. ప్రభుత్వం సైతం కీలెంచి వాత పెట్టకుండా సంబంధం లేని యార్డుల్లో విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో సిలికా ఖనిజం ముడి పదార్ధంగా వినియోగించే పరిశ్రమల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతోంది. దీనికితోడు ఇక్కడ సిలికా ఖనిజం కొనుగోలు చేస్తున్న పరిశ్రమలు సైతం ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటున్నట్లు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం అందరి మంచిని దృష్టిలో ఉంచుకుని మైనింగ్ అధికారులు చేస్తున్న కాయాపన పైనా దృష్టి సారించాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బూదనం వద్ద తిరుమల పాల ప్యాక్టరీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓజిలి మండల పెదపరియకు చెందిన శ్రీరామ్ వెంకటరమణయ్య(44) మృతి చెందారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో స్వగ్రామం పెదపరియకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న సమయంలో ముందు వెళుతున్న ఆటోను అదిగమించే క్రమంలో ప్రమాద వశాత్తు ఢీకొనడంతో అక్కడకక్కడే మృతి చెందారు. అదే సమయంలో వెనుకగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాదారులు అదుపుతప్పి మృతి చెందిన యువకుడి వామనాన్ని ఢీకొన్నారు ఈ సంఘటనలో ఆ వాహనంలో ఉన్న ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. సంఘటనపై కేసు నమోదుఏ చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిల్లకూరు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు.

## నేడు జిల్లాలో అన్ని ప్రైవేట్, పభుత్వ పాఠశాలలు పనిచేస్తాయి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు శనివారం పని దినంగా ప్రకటించినమని, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఈ విషయాన్ని గుర్తించి శనివారం యధావిధిగా పాఠశాలల్లో కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇదివరకే అధిక వర్షాల కారణంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. అపార్ సెల్ఫ్ అసైన్మెంట్ మోడల్ పేపర్ వన్, సెల్ఫ్ అసైన్మెంట్ పేపర్ టు మార్కులు ఆన్లైన్ లో నమోదు చేయుటకు 9వ తేదీ తప్పనిసరిగా పాఠశాలలు పనిచేయాలని యాజమాన్యాలను ఆయన కోరారు.

# విద్యా ప్రదాత చక్రవర్తి రెడ్డి

**ఎస్ డి హెచ్ ఆర్ కళాశాలలో ఘనంగా చక్రవర్తి పుట్టినరోజు వేడుకలు**

**చక్రవర్తి రెడ్డికి పలువురు రాజకీయ ప్రముఖులు జ్ఞాపకలతో శుభాకాంక్షలు వెల్లువ**

**200 మంది రక్తదానం, 2500 మంది పేద రోగులకు అన్నదానం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పేద విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి అభివృద్ధి ఎనలేని కృషిచేసిన ఘనత ఎస్ డి హెచ్ ఆర్ కళాశాల ఛైర్మన్ చక్రవర్తి రెడ్డికి దక్కుతుందని పలువురు రాజకీయ, విద్యాసంస్థల అధినేతలు కొనియాడారు. ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి జన్మదిన వేడుకలు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. చక్రవర్తి రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని రాజకీయ ప్రముఖులు, పలు విద్యాసంస్థల అధినేతలు, ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును ఏర్పాటు చేసి అందరికీ పంచిపెట్టారు.



### రక్త దాన, అన్నదాన కార్యక్రమాలు...

ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ చక్రవర్తి రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఆయా విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులు విద్యార్థులు రుయా ఆసుపత్రిలో సుమారు 2500 మంది పేద రోగులకు అన్నదానం చేశారు. అలాగే ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థలకు చెందిన 100 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉష మీడియాతో తమ విద్యాసంస్థల ఛైర్మన్ చక్రవర్తి రెడ్డి వేలాదిమంది విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇవే కాకుండా ప్రతి ఏటా చక్రవర్తిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సామాజిక సేవా కార్యక్రమాలు రక్తదాన కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తోందన్నారు. చక్రవర్తి రెడ్డికి నగరంలోని రాజకీయ ప్రముఖులతో పాటు విద్యావంతులు, మేధావులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

## మాజీ సీఎంను కలిసిన వైకాపా నేతలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షులు వై.యస్.జగన్‌మోహన్ రెడ్డిని సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన వైకాపా నేతలు తాడేపల్లి లోని వారి నివాసం వద్ద వై.యస్ జగన్‌మోహన్ రెడ్డిని సూళ్లూరు పేట నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న పలు విషయాలను వారితో చర్చించారు.

## సందాని తండ్రి అనారోగ్యంతో మృతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.సందాని తండ్రి షేక్.ఖాజా మొహిద్దీన్ మధ్యాహ్నం కార్వేటినగరం పంచాయతీ నందు వారి స్వగృహంలో స్వర్గస్తులైనారు. శనివారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరుగును వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ అతని ఆత్మకు శాంతి కలగాలని కోరు కుంటూ చెంగల్రాయ యాదవ్ సంతాపం తెలిపారు. స్థానిక శాసనసభ్యులు థామస్ ఫోన్ ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంతాపం తెలిపారు.

## పనబాక లక్ష్మికి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మికి తిరుపతి పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షులు తాక్కలపాటి ప్రకాష్ నాయుడు తిరుమలలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆమెకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోగినేని సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసిన పాపారెడ్డి



**వాకాడు, మేజర్‌న్యూస్:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను శుక్రవారం గూడూరు నియోజక వర్గ బిజెపి కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గూడూరు సబ్ కలెక్టర్‌గా ఆనంద్ పనిచేసిన సందర్భమును ఇరువురు గుర్తు చేసుకున్నారు. పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి అప్పటి ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌తో గ్రామ సమస్యల మీద, అభివృద్ధి పనుల మీద వచ్చినట్లు తెలిపారు.

## 28 మద్యం బాటిల్స్ పట్టివేత.. వ్యక్తి అరెస్టు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలో పిల్లారి కుప్పంలో లోకేష్ వద్ద 28 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. గుడిపాల మండ లం ఎస్సై రామ్మోహన్ కథనం వివరాలు ఉన్నాయి. రహస్య సమాచారం మేరకు చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని వెప్పాలమాను చేను పంచాయతీ, పిళ్లరికుప్పం గ్రామంలోని హెచ్. లోకేష్ నివాసం వద్ద తనిఖీలు చేయగా ఆ వ్యక్తి వద్ద అక్రమంగా 28 బాటిల్స్ (ప్రతి 180 మి.లీ.) ట్రాపికానా బ్రాండి కలిగి ఉన్నాడు. మొత్తం మోతాదు 5.04 లీటర్లు, విలువ రూ.2,772 (ప్రతి బాటిల్ రూ.99). దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతు న్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ప్రజలు ఎవరైనా గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహి స్తూ ఉంటే ఆ సమాచారం అందించాలని అందించిన వారి సమాచారాన్ని కోపంగా వస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో మద్యం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనలో ఎస్ఐ రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దజీయర్ మఠం చైర్మన్ సందర్శన



**తిరుమల, మేజర్‌న్యూస్:** పెద్దజీయర్ మఠాన్ని టిటిడి చైర్మన్ సంద ర్శించి పెద్ద జీయర్ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనం తరం అఖిలాండంలో బేడి ఆంజనేయస్వామికి పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టారు.

## బెంగళూరుకు ఆర్టీసీ సర్వీసులపై డిఎంకు అభినందనలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** వారాంతపు దినాల్లో పలమనేరు నుండి బెంగళూరు నగరానికి రాకపోకలు సాగించడానికి విపరీతమైన రద్దీ ఉన్న దృష్ట్యా పలమనేరు ప్రాంత వాసులు పడుతున్న కష్టాలను తీర్చే క్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు ఎన్.అమర్నాథ్ రెడ్డి సహకారంతో శుక్ర, శని, ఆది, సోమవారాల్లో పలమనేరు నుండి బెంగళూరుకు కొత్తగా బస్సు సర్వీసులు నడపడాన్ని స్వాగతిస్తూ పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు స్థానిక ఆర్టీసీ డిపో నందు డిపో మేనేజర్ టీ.కే.స్వామిని కలిసి శాలువాతో సత్కరించి అభినం దించారు. సంస్థఅధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, కార్యదర్శి నర సింహులు మాట్లాడుతూ కార్తీక సోమవారాల్లో రద్దీ దృష్ట్యా చుట్టు పక్కల ఉన్న శైవ క్షేత్రాలకు కూడా పలమనేరు డిపో ద్వారా ప్రత్యేకం గా సర్వీసులు నడపనున్నట్లు డిపోమేనేజర్ తెలిపారన్నారు. పలమ నేరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన ప్రయాణం చేసి డిపో పటిష్టతకు సహకరించా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, విజయ్ కుమార్, దొరస్వామి, దవనముని పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### 12 అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ధర్మరాజుల గుడి ఎదురుగా ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి 12 అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్. న్యాయ వాదులు, పారా లీగల్ వాలంటరీ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పిల్లలను, మహిళలను అధికంగా మానవ అక్రమ రవాణా జరుగు తుందని, దీనికి తగుజాగ్రత్తలు తీసుకుని బాగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

## కారు, ద్విచక్ర వాహనం ఢీ.. యువకుడి మృతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని తులసి మునెమ్మ గుడి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఓయువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గంగవరం మండలం నడింపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ నారా యణ అలియాస్ చరణ్, పలమనేరు రంగాపురంకు చెందిన అప్సర్ ఇద్దరు మదనపల్లి నుండి పలమనేరుకు వస్తుండగా పలమనేరు నుండి మదనపల్లె వైపు మదనపల్లి వైపు వస్తున్న కారు ఢీకొనడంతో చరణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయ పడిన అప్సర్‌ను 108వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిగా మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించి ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపంజాణి ఎస్సై సహదేవి తెలిపారు.



## ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్‌కు ఎంపిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని సాయినగర్ గంగవరంలో గల ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా రెండవ రోజు జరిగిన క్యాంపస్ సెలక్షన్ లో 163 మంది ఉద్యోగాలకుఎంపిక అయ్యారు. వశిష్ట సాఫ్ట్వేర్ సొల్యూషన్ నందు 18 మంది కెరీర్ 365 కంపెనీ నందు 29 మందిక్యూస్ కంపెనీ నందు15 మంది ఇనోవ్ టెక్నాలజీస్ నందు 20 మంది హెచ్ డి ఎఫ్ సి నందు 21 మంది ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ నందు 8 మంది ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంకు నందు 7 మంది సెవెన్ హిల్స్ ఎంటర్ ప్రైజెస్ నందు 45 మందివిద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ ఎంవిఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి సుధా వారిని అభినందించారు.

## స్మశానానికి దారి కల్పించరా?

### ఆర్డీఓ ఎదుట కెవిపిఎస్ నాయకుల డిమాండ్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తడుకు పంచాయతీ రంగుంట యానాది కాలని స్మశానానికి దారి కల్పించేది ఉందా లేదా అని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. స్మశాన వాటిక అవసరమై ఆర్డీఓ తో ప్రశ్నిస్తూ పుత్తూరు తహసీల్దార్‌కు విన్నవించిన పట్టించుకోవట్లేదని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పుత్తూరు మండలం తడుకు లెక్క దాకల సర్వే నంబరు 272/2లో గత 100 సంవత్సరాలుగా స్మశానం అనుభవంలో వుంది. ఆ భూమిని నాపట్ట అని ఓ రైతు ఇకా మీదట స్మశానం వేరే చోట ఏర్పాటు చేసుకోవాలని బెదిరిస్తున్నారని ఆర్డీఓకు విన్నవించారు. ఈ విషయమై గ్రామస్తులతో కలిసి ఆర్డీఓను కలిశామని తెలిపారు. పుత్తూరు తాసిల్దార్‌కు ఆర్డీఓ రంగంట స్మశాన వాటికను ఆ సమస్యను పరిష్కరించాలని పుత్తూరు డిప్యూటీ తహసీల్దార్‌కు ఆదేశించినట్లు తెలిపారు. ఆర్డీఓ స్పందించి స్మశాన వాటికకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, వ్యవసాయ కార్మికసంఘం ఇ.శ్రీనివాసులు, గ్రామస్తులు, బాలయ్య, నాగరాజు, వాళ్ళమ్మ, శేఖర్, గిరి తదితరులు పాల్గొన్నారు.





## తెదేపా సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీడీపి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టి ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని కట్టబెట్టారని ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలన్నారు. తెదేపా పార్టీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. రూ.100 చెల్లించి తెదేపా సభ్యత్వం తీసుకోవడం ద్వారా రూ.5లక్షల వరకు భీమా సౌకర్యం, సాధారణ మరణానికి రూ.10వేలు మట్టి ఖర్చులు వస్తాయనే విషయాన్ని వివరించాలన్నారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో చిత్తూరు నియోజకవర్గంను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన కిలివేటి అల్లూరు అనిల్ రెడ్డి

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గం మాజి శాశన సభ్యులు కిలివేటి సంజీవయ్య 'సూళ్లూరుపేట మండల ప్రసిడెంట్ 'అల్లూరు అనిల్ రెడ్డి 'జిల్లా సహకార బ్యాంక్ మాజీ చైర్మేన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి 'నాయుడు పేట నుంచి మరి కొంత మంది సనియర్ నాయకులు 'సూళ్లూరుపేట మున్సిపాలిటీ కార్పొరేటర్ మీ యం రామక్రిష్ణ 'విజయవాడ 'తాడేపల్లిలోని మాజి ముఖ్యమంత్రి వైయస్ 'జగన్మోహన్ రెడ్డి 'నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన సూళ్లూరుపేట నియోజిక వర్గంలో ఉన్న వైయస్ ఆర్ 'కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మీరు తోడుగా నీడగా నిలిచి వారికి మేమున్నాము అన్నా బరోసా ఇవ్వాలని వారితో చర్చించి నట్లు తెలిసింది. దీంతో మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ' మాట్లాడుతూ నియోజక వర్గం అంతా





తిరుగుతూ ప్రజలకు సహకరిస్తున్నట్లు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఓజిలి మండల వైకాపా నేతలు

**ఓజిలి, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి , వైకాపా సీనియర్ నాయకులు దేశీ రెడ్డి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పాదర్తి హరనాథ్ రెడ్డి, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం మండలం లో సమస్యలను వారికి తెలియజేశారు. వారి వెంట పలువురు ఉన్నారు.

## శ్రీసిటీలో 'సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సు

**తడ/శ్రీసిటీ,మేజర్ న్యూస్:** జిల్లా పోలీసు శాఖ, సైబర్ నేర విభాగం, శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివిధ పరిశ్రమల ఐటి, మానవ వనరుల మేనేజర్‌లకు శుక్రవారం శ్రీసిటీలో 'సైబర్‌క్రైమ్, సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రకాల సైబర్ నేరాలు, బెదిరింపులు, నివారణ చర్యలు, సంబంధిత ఇతర అంశాలపై హైదరాబాద్‌లోని సైబర్ సెక్యూరిటీ నిపుణులు ఐఎల్ నరసింహరావు వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీసిటీ సెక్యూరిటీ, విజిలెన్సు విభాగాధికారి వై.రమేష్, అవగాహన సదస్సు నిర్వహణకు శ్రీసిటీని ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ వర్గాలకు దీని ఆవశ్యకత ఎంతైనా ఉందన్న ఆయన, సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా లేకుంటే జరిగే నష్టాలను అర్థం చేసుకోవడంతో పాటు రక్షణ వ్యవస్థ కోసం చేపట్టాల్సిన నియంత్రణ చర్యల గురించి వివరంగా తెలుసుకోవాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు సదస్సు ముఖ్య ఉద్దేశ్యాలను వివరిస్తూ, తిరుపతి పోలీసు సూపరింటెండెంట్ ప్రత్యేక చొరవ మేరకు, జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పారిశ్రామిక వర్గాల ప్రయోజనాల కోసం జిల్లాలో ప్రత్యేకంగా శ్రీసిటీలో పరస్పర చర్చా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం సైబర్ దాడుల నుంచి ఎలా తప్పించుకోవాలి, పని ప్రదేశాలు, ఇంటి వద్ద ఇంటర్నెట్‌ను ఎలా సురక్షితంగా ఉపయోగించాలి వంటి ప్రాథమిక సైబర్ సెక్యూరిటీ అంశాలపై అవగాహనను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. నరసింహారావు తన ప్రసంగంలో ప్రస్తుత సైబర్ బెదిరింపులు, ఆర్థిక మోసాల వ్యూహాలు, కంప్యూటర్ హ్యాకింగ్ తో పాటు పెరుగుతున్న డిజిటల్ విజిలెన్స్ అవసరాన్ని ప్రస్తావించారు. సైబర్ నేరాలలో ఆర్థిక నేరాలది అగ్రస్థానం అన్న ఆయన, ఇందుకోసం వాట్సాప్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుండి వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు. 'ర్యాన్సమ్ వేర్' వంటి సైబర్ అటాక్‌ల గురించి వివరిస్తూ, కార్పోరేట్ డిజిటల్ ఆస్తులు లక్ష్యంగా దీనిని వినియోగిస్తూ కంపెనీలు, వ్యక్తుల నుండి పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తారని తెలిపారు.ఆయా వెబ్‌సైట్ ప్రామాణికతను ధృవీకరించడం చాలా ముఖ్యమని హెచ్చరించారు. సైబర్ నేరాలకు సంబంధించిన కొన్ని కేస్ స్టడీలపై ఆయన చర్చించారు. ఈ సదస్సులో శ్రీసిటీ సీఐ బి.వి.శ్రీనివాసులు, శ్రీసిటీలోని పరిశ్రమలకు చెందిన 120 మంది హెచ్‌ఆర్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్‌లు హాజరయ్యారు.





### సూర్య వార్తకు స్పందన

## చెత్త తొలగించిన పురపాలక సిబ్బంది

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో మురుగు కాలువల్లో పూడిక తొలగించి దుకాణాల ముందు ఉన్న చెత్తను ఎట్టకేలకు పురపాలక సిబ్బంది తొలగించారు. పూడిక మట్టి దుకాణాల ముందు ఎత్తక పోవడంపై వ్యాపారుల ఆవేదనపై సూర్య కథనంతో పురపాలక శాఖ అధికారులు స్పందించారు. కార్మికులను అక్కడకు పంపి పూడిక తీసిన మట్టిని తొలగించడంతో వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. వారం రోజులుగా పూడిక మట్టి దుర్వాసనతో అల్లాడినట్లు వాపారులు పేర్కొన్నారు.




## వరసిద్ధునికి వెండి యజ్ఞోప వేతం విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన అరుణ నాయుడు కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం రూ.50 వేలు విలువ చేసే 500 గ్రాములు బరువుగల యజ్ఞోప వేతం ఆభరణం విరాళంగా ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతుల మీదగా అందజేశారు. ఈవిరాళ ధాతకు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వామివారి దర్శనంభాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే తాట తీస్తా ..

### ఎక్సైజ్ సిఐ సురేంద్ర



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో బెల్టు షాపులు నిర్వహించే వారి తాట తీస్తాం అని సూళ్లూరు పేట ఎక్సైజ్ సిఐ. సురేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం సూళ్లూరుపేట ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది చోటా నాయకులు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కొంత మందిని బెల్టు షాపులు పెట్టుకుంటే మీకు రోజుకు రూ.1000 ఆదాయం వస్తుంది. పోలీసుల విషయం మేము చూసుకుంటాము అని చెప్పేవారు ఉన్నారు. ఆ నాయకుల మాయలో పడి మీరు బెల్టు షాపులు నిర్వహిస్తే మీ పై చట్ట పరంగా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. తరువాత మీరు కోర్టులు చుట్టూ తిరుగుతూ మీ జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. పట్టణంలో ఉన్న వైన్ షాపులు నిర్వాహులు కూడా చట్ట ప్రకారం ఉదయం 10 గంటల నుండి షాపులు పెట్టుకోవాలన్నారు. అంతే కాకుండా బంక్ ల్లో మద్యం విక్రయించిన ఆషాపు పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైన్ షాపులు నిర్వహించే వారు మాకు సహకరించి పద్ధతి ప్రకారం మీ వ్యాపారాలు చేసుకోవలన్నారు. గీత దాటితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ గాయకుడు కార్తీక్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ గాయకుడు కార్తీక్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## గౌతమ్ హాస్పిటల్ ప్రారంభించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** మనుషులకు ఆ బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమే అని అలాంటి వైద్యరంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంచుకొని పదిమంది ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "గౌతమ్ హాస్పిటల్" యాజమాన్యాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ,మనస్ఫూర్తిగా అభినందించారు. శుక్రవారం వారి చేతుల మీదగా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ ఆసుపత్రిని వారు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్ హాస్పిటల్" యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ హాస్పిటల్ సేవలు నిష్పక్షపాతంగా ఉండాలని రోగుల రోగనిర్ధారణ సరిగ్గా చేసి వారికి నాణ్యమైన ట్రీట్మెంట్ ఇవ్వాలని సూచించారు. పేద ప్రజలకు మంచి వైద్యం అందించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో వైద్యం తీసుకువచ్చి వారికి మరింక సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## కొక్కు ఆధ్వర్యంలో ఆలయానికి భూమి పూజ

**సూళ్లూరుపేటరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని తీర ప్రాంతాల్లోని తోటకట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం మండల నాయకుడు కొక్కు శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి భూమి పూజి చేశారు. కొన్ని సంవత్సరాల నుండి ఆలయ భూములను గూర్చి పలు మార్లు ఇరు వర్గాలు మధ్య ఆలయ భూముల వివాదాలు జరుగు తుండటంతో గుడి నిర్మాణంలో ఆలస్యం ఏర్పడింది. ఎట్టి కేలకు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండెపాటి గంగా ప్రసాద్ ఆలయ నిర్మాణం కోసం ఆయన సొంత నిదులు 10 లక్షలు విరాళం అందించారు. దీంతో ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని అదిక మించి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాకం వెంకట సుబ్బయ్య తిరుపాలు 'గొంజి వెంకటేశు 'కట్టా సుధాకర్ 'జానికి రామయ్య ' చిలకా వెంకటేశు 'పాకనాటి ప్రబాకర్ ' తదితరులు పాల్గొన్నారు.





## అర్బన్ హెల్త్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ టీం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక చవట పల్లి, టెలిఫోన్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్పెషల్ టీం వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు ఇచ్చేటటువంటి అన్ని రకాల ఉచిత ఆరోగ్య సేవలను తనిఖీ చేశారు. ఓ పి, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ మెయింటినెన్స్, ల్యాబ్ పరీక్షలు,మందుల పంపిణీ,వాక్సిన్ నిల్వ, అసంక్రమణ వ్యాధులకు బిపి, షుగర్, థైరాయిడ్, గుండెవ్యాధులు, పక్షవాతం మొదలగువాటికి ఇచ్చేటటువంటి సేవలను, ఈ సంజీవనికి వచ్చే కాల్స్ పై, టి.బీ కేసులకు ఇచ్చేటటువంటి చికిత్స పై, లేప్రోసీ కేసులపై, ఏఎన్ఎం ఏపీ హెల్త్ ఆప్ నందు నమోదు చేసే అన్ని రకాల సేవలపై, ఈ ఆశ యాప్ నందు ఆశ కార్యకర్తలు నమోదు చేసి అన్నీ సేవలపై, హెల్త్ సెంటర్ నందు పనిచేసే సిబ్బంది యొక్క సమస్యలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్,ఎపిడి మియాలజిస్ట్ శ్రీవాణి, డాక్టర్ దిలీప్ కుమార్, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు అవగాహనలో టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** సభ్యత్వ నమోదులో కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలపాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. శాంతిపురం మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, రాళ్ళబూదుగూరు శ్రీ కోదండస్వామి దేవస్థానంలో శుక్రవారం సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు వల్ల పార్టీ కార్యకర్తలకు కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించారు. విధిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకోవడంతో పాటు, నూతనంగా సభ్యత్వ నమోదును చేయించి, సంఖ్యను పెంచాలని సూచించారు. తద్వారా పార్టీ ఆదేశించిన లక్ష్యాన్ని చేరుకోగలమని, సభ్యత్వ నమోదులో కుప్పాన్ని రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. దీంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నిలబెట్టిన వారిమవుతామని వారు అభిప్రాయపడ్డారు. ఐక్యంగా పనిచేసి సభ్యత్వ నమోదును పెంచాలని, పార్టీ ఖ్యాతిని మరింతగా ఇనుమడింప చేయాలని తెలియజేశారు. సభ్యత్వ నమోదుతో.. సమాజంలో గౌరవం పెరుగుతుందని, పార్టీ శ్రేణులకు బరోసానిస్తుందని మండల అధ్యక్షుడు విశ్వనాథ్ తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉదయ్ కుమార్, గుంజర్లపల్లి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, పి వి నాగరాజు, చంద్రశేఖర్, ఆర్ఎస్ మని, రుద్రప్ప, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఊరి గంగమ్మ మహా కుంభాభిషేకం



**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బడుగుమాకులపల్లి గ్రామంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించిన దేవాలయం పైన నూతన విమాన గోపుర కలశ స్థాపన చేసి శ్రీ ప్రసన్న ఊరి గంగమ్మ అమ్మవారి శిలా విగ్రహాన్ని శుక్రవారం ప్రతిష్టించారు. ఇందులో భాగంగా అమ్మవారికి మహా కుంభాభిషేకం,విశేష పూజ మహా మంగళ హారతి, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ ప్రసన్న ఊరి గంగమ్మ అమ్మవారు కాంతారా రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ మహా కుంభాభిషేకంలో గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారాయణ గిరి షెడ్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఏఈఓ

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల నారాయణ గిరి షెడ్లను టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి శుక్రవారం వేకువజామున ఆకస్మిక తనిఖీ చేశారు. యాత్రికులకు భోజన, పాలు సకాలంలో అందుతున్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. శ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. చలికాలం కావడంతో వేడి పాలు నిరంతరాయంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేటట్లుగా చూడాలన్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్స్-2లో వేచి ఉన్న భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## పట్టణంలో తాత్కాలికం వస్త్ర దుకాణాలు అనుమతులు వద్దు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్ రెడిమేడ్ వర్తక సంఘం రాబోవు 2024 దసరా. నూతన సంవత్సరం 2025 మకర సంక్రాంతి పండుగలు సందర్భంగా ఇతర ప్రాంతలు వారి తాత్కాలిక వస్త్ర దుకాణములు అనుమతి నిరాకరించి మమ్ములను ఆదుకోవలసినదిగా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఫంక్షన్ హాల్స్. కళ్యాణ మండపములు ప్లాట్ ఫామ్స్ లలో చట్టా వ్యతిరేకంగా విక్రయిస్తున్నారు. వారిని నియంత్రించి శ్రీకాళహస్తి పట్టణంలో స్థిరంగా వ్యాపారం చేస్తున్న మాకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా. నూతన సంవత్సరం. మకర సంక్రాంతి. పండుగలు మన హిందువులకు అతి ముఖ్యమైన పండుగలు. ఈ సందర్భంగాసంవత్సరంలో అధిక శాతం వ్యాపారం జనవరి మాసం 10 రోజులు మాత్రమే వ్యాపారం జరుగును అనే విషయాన్ని తమకు తెలియజేస్తూ గతంలో 2018 నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన జీఎస్టీ వలన కూడమా వస్త్ర వ్యాపారం పూర్తిగా దిగజారి పోయినది. జీఎస్టీ లైసెన్స్ కలిగిన మేము పూర్తిగా నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యాపారం సాగిస్తున్నాము. ఈ సమయంలో పండుగలు సందర్భముగా మా అందరికి వ్యాపారం ముఖ్యం ఇటువంటి సందర్భములో ఎటువంటి లైసెన్స్ లేని ప్రక్క ప్రాంతములు తమిళనాడు, కర్ణాటక. ఇతర ప్రాంతముల వారు వచ్చి కళ్యాణ మండపములు, ఫంక్షన్ హాల్స్. రోడ్లపై తాత్కాలిక దుకాణములు ఏర్పాటు చేసుకొని మా వ్యాపారంను పూర్తిగా దెబ్బతీస్తు మమ్ములను ఆర్థికముగా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కావున మా అందరి సమస్యను మీ యొక్క దృష్టికి తీసుకొని వస్తున్నాము. కావున దయవుంచి బయటి ప్రాంతముల వారి తాత్కాలిక వస్త్ర దుకాణములకు అనుమతులను నిరాకరించి మమ్ములను ఆదుకోవలసినదిగా మిమ్ములను సవినయంగా ప్రార్థిస్తున్నాము.





## ప్రభుత్వ ధనం దుర్వినియోగం!

### ఉపయోగంలో లేని పాల శీతలీకరణ కేంద్రం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో మండల సమాఖ్య ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన పాలశీతలీకరణ కేంద్రాలు లక్షలు ఖర్చుపెట్టి యంత్రాలు కొనుగోలు చేసి వాటిని నిరుపయోగంగా వదిలివేయడం జరిగింది.ప్రజాధనం ఈ విధంగా దుర్వినియోగం అవడం పై పలువిమర్శలు వినిపిస్తున్నాయి.గతంలో పాలకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వపాలకులు తమ సొంతడైరీ దెబ్బతింటుందని ఈ మండల సమాఖ్య తరపున ఏర్పాటు చేసిన పాలశీతలీకరణ కేంద్రాన్ని మూసివేశారని విమర్శలు వినిపిస్తున్నాయి.కావున ప్రస్తుత ప్రభుత్వానికి వీటిని తిరిగి ప్రారంభించడం కష్టతరం,కావున ఉన్నతాధికారులు ఈ పాలశీతరణ కేంద్రాన్ని పునఃప్రారంబించి డ్వాక్రాసంఘాల ఆదాయ మార్గాలు పెంచాలని పలువురు అంటున్నారు.

## నాణ్యతమైన సిసి రోడ్ పనులు చేపట్టండి

**- డ్వామా పి డి రవికుమార్**

**పెనుమూరు, మేజర్ న్యూస్:** పెనుమూరు మండలం నందు సాతంబాకం పులికల్లు గుంటిపల్లి గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిమెంటు రోడ్ల నిర్మాణం పనులను డ్వామా పిడి రవికుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. సిసి రోడ్ నిర్మాణ పనులు నాణ్యత కలిగిన ఉండాలని నిర్లక్ష్యం లేకుండా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు చరణ్, లోకేష్, ఉపాధి హామీ ఈసీ సతీష్, టి ఏ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంజేపీ గురుకులంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్:** దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎం జె పి బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. డాక్టర్ చైతన్య విద్యార్థులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. జ్వరం ఉన్న విద్యార్థులను వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. జ్వరం విరోచనాలు సంభవిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి కాచి చల్లార్చిన నీటిని అందించాలని సూచించారు. శారీరక పరిశుభ్రత, చేతులు శుభ్రపరచుకోవడం వంటి అలవాట్లు ప్రతి విద్యార్థి పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఇన్చార్జి ప్రిన్సిపాల్, ఏఎన్ఎం డోరతి, శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వాలంటరీ మంజుల, గురుకులం నర్స్ మౌనిష పాల్గొన్నారు.



## టీటీడీ పాలక మండలి సభ్యునికి సన్మానం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు కోటేశ్వరరావును శుక్రవారం టీడీపీ మండల నేత కన్నలి ప్రతాప్ రెడ్డి దుశ్శాలువతో సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కోటేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కన్నలి ప్రతాప్ రెడ్డి కోరుకున్నారు.

## శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు ఆలయ మహా కుంభాభిషేకం

**- హాజరైన తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల రిషితా రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసియున్న ఏడు గంగమ్మల అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి. కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నాలమ్మ తల్లికి వెండి బిందె బహూకరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం పానగల్లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పొన్నాలమ్మ తల్లి గ్రామ దేవత కు ఏర్పేడు మండలం చిన్న అంజిమేడు గ్రామానికి చెందిన కందాటి రాధిక, కందాటి లావిత్ సుమారు రెండు లక్షల విలువ చేసే వెండి బిందెను పొన్నాలమ్మ గుడి చైర్మన్ పుదురులక్ష్మణ్ రెడ్డికిశుక్రవారం అందజేశారు. వారికి పొన్నాలమ్మ గుడి పూజారి జగదీష్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో సంపూర్ణ పారిశుద్ధ్యం కార్యక్రమాలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీలోని వారపు సంత బీసీ కాలనీ ధర్మరాజు ఆలయ వద్ద శుక్రవారం సంపూర్ణ పారిశుద్ధ కార్యక్రమాల భాగంగా మురికి కాలవల శుభ్రం చేయడం, వారపు సంత పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో చంద్రమౌళి మేజర్ పంచాయతీ ఈవో నాగరత్నమ్మ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు హరిత రాయబారులు చేత పనులు నిర్వహించారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీదేవి ఆలయంలో రాహుకాలం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ సమావేశంలో సమస్యల వెల్లువ

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల ఎంపీడీవో కార్యాలయంలో ఈ శుక్రవారం జరిగిన సాధారణ సర్వసభ సమావేశములో అనేక రంగాలలో గల సమస్యలు వెల్లువెత్తాయి, ముఖ్యంగా గుడిపాల మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో అనేకమంది విద్యార్థిని విద్యార్థులు మారుమూల గ్రామాలు నుండి వస్తున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం లోపించడంతో విద్యార్థినిలు పాఠశాలకు హాజరు కాలేక విద్యనభ్యసించలేక మధ్యలోనే వదిలేసిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు, ఇక ఆర్ అండ్ బి వ్యవస్థ పత్తా లేదు, జాతీయ రహదారి నరహర పేట నుంచి వేలూరు జాతీయ రహదారి మరింత ప్రమాదకరం దయనీయంగా ఉన్నా వరుస పత్రిక కథనాలు వెలువెత్తుతున్నా స్పందించని సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతలు పూడ్చడం కార్యక్రమంలో నైనా రోడ్లు మరమ్మత్తు చేయించాలని పానాటూరు సంబంధించిన మొగలి రెడ్డి ప్రసంగించారు, ఇక బెంగళూరు చెన్నై జాతీయ రహదారి పనులు



గత ఆరు సంవత్సరముల నత్త నడకలో నడుస్తున్న తరచూ ప్రమాణాలు జరుగుతున్న రోడ్ల పనులు వేగవంతం చేయలేకపోతున్నారు, ఇక మండల పరిధిలో సర్వీస్ రోడ్లు లేక వాహన చోదకులకు తప్పని చలాన్ల తిప్పలు, సర్వీస్ రోడ్లు పూర్తిగా చిన్న చిన్న దుకాణాలకు కబ్జాలై విసుగెత్తుతున్న వాహన చోదకులు. ఇలాంటి సమస్యలు చెబుతూ పోతే కోకోనలుగా ఉన్నాయి మండలంలో ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్యన పెద్దగా వ్యత్యాసం కనిపించలేదని విసుగెత్తిపోతున్నారు, ఇకనైనా ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి పై సమస్యలను నివృత్తి చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజన్, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, ఎస్సై రామ్మోహన్, విద్య, వైద్య, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ కమిటీ మెంబర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించండి

**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** వెలుగు శాఖ పరిధిలో పనిచేస్తున్న విఓఏ సంఘమిత్రలులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సిఐటియు అనుబంధ వీఓఏ ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎన్నికల హామీలను నెరవేర్చాలంటూ స్థానిక తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం వెలుగు వీవోఏలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు గెడి వేణు మాట్లాడుతూ



గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడేళ్ల కాల పరిమితి జీవోను రద్దు చేయాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా వెలుగు శాఖలో పనిచేస్తున్న 28 వేల మంది వీఓఏల జీవితాలు రోడ్డున పడతాయని ఆవేద వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు నెలలు బకాయిని విడుదల చేయాలని కోరారు. వీఓఏల ఉద్యోగ భద్రత కోసం హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలనీ, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జెండర్ పేరుతో పురుష వీఓఏల తొలగింపులకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఇప్పటికే తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వీఓఏలపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాలనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్ మధుసూదన్ రావుకు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, పలువురు వీఓఏలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు సాయి విద్యానికేతన్ విద్యార్థి

**గూడూరు, మేజర్‌న్యూస్:** హాకీ పోటీలలో గూడూరుకు మరోసారి సాయి విద్యానికేతన్ విద్యార్థి గుర్తింపు తీసుకు వచ్చారు. హాకీ క్రీడకు గూడూరుకు అవినాభావ సంబంధం ఉందంటే అతిశయోక్తి కాదు. గూడూరులోని సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి బాలాజి అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడంతో పట్టణంలోని హాకీ ప్రియులు, పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అండర్ 17 విభాగంలో అంతర జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో విశేష ప్రతిభ కనభరిచిన బాలాజీని రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. ఈ నెల 17వ తేదీన హర్యాన రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొనబోతున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ఉపాధ్యాయులు మన్నూరు మల్లికార్జున మాట్లాడుతూ అనతి కాలంలోనే సాయి విద్యానికేతన్ పాఠశాల గూడూరు డివిజన్లోనే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రగామి విద్యా సంస్థగా ముందుకెళ్తున్నది. విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాలలో ఓవర్ డెవలప్మెంట్ నినాదంతో సాయి విద్యానికేతన్ విద్యాసంస్థలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ సంవత్సరం పాఠశాల నుండి ముగ్గురు



విద్యార్థులు వివిధ రకాల పోటీలలో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం చాలా ఆనందనీయమన్నారు. విద్యార్థిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చైతన్యకి శుభాకాంక్షలు తెలియజేశారు. ముమ్ముందు బాలాజీ అనేకరకాల విజయాలు సాధించి జాతీయ స్థాయిలో కూడా ప్రాతినిధ్య వహించాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులు కూడా బాలాజీ నుంచి స్ఫూర్తి పొంది వివిధ రంగాలలో రాణించాలన్నారు. బాలాజీ కి పాఠశాల వైపు నుండి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు మార్పులకు సువర్ణ అవకాశం

**నగరి, మేజర్ న్యూస్:** నగరి పురపాలకసంఘము పరిధిలోని ప్రజలకు తెలియజేయడం ఏమనగా భారత ఎన్నికలసంఘం వారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్-2024 భాగముగ ఓటరు జాబితాను అప్ డేట్ చేయుట కొరకు నగరి పురపాలకసంఘ నందు తేది: 09.11.2024, 10.11.2024, 23.11.2024 మరియు 24.11.2024 నందు బూత్ స్థాయి అధికారులు వారి వారి పోలింగ్ స్టేషన్ యందు అందుబాటులో వుండి ప్రజల నుంచి వచ్చిన వినతులు (అనగా ఓటరు నమోదు మరియు మార్పులు) స్వీకరించేదరు. కావున పట్టణ ప్రజలు అందరు, బూత్ స్థాయి అధికారులకు సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసినదిగా తెలియజేయడమైనది.



## జాతీయ తెలుగు సాయి భక్త సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరణ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో నిర్వహించు జాతీయ స్థాయి తెలుగు సాయి భక్త సమ్మేళనం కార్యక్రమం కరపత్రాలను శుక్రవారం స్థానిక ఆనంద సాయి నిలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ శిరిడి సాయి భక్త సేవా ట్రస్టు ఛైర్మన్ ఎస్-ఎల్ నరసింహారావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల మహారాష్ట్రంలోని శిరిడి గ్రామంలో అంతర్జాతీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. 2025 జూన్ 6,7,8 తారీఖుల్లో జాతీయ స్థాయిలో తెలుగు సాయి భక్త సమ్మేళనం తిరుపతి జిల్లా వాకాడు లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయిలో 1200 మంది సాయి ఉపన్యాస గుర్త ఎవులు, మరో 3 వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని వాకాడులో నిర్వహించడం ఇక్కడ భక్తుల అదృష్టమన్నారు. ఈ కా ర్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్ లక్ష్మీ, హైదరాబాద్ కన్వినర్, సభ్యురాలు కె పద్మ, ఎన్ పద్మ, తిరుపతి జిల్లా కన్వినర్, విజయలక్ష్మి, కోఆర్డినేటర్లు సురేష్ రెడ్డి,కొండయ్య, వెంకటేశ్వర్లు సభ్యులు పాల్గొన్నారు.

## పరిశోధన విద్యార్థులకు ఫెల్లోషిప్ నెలకు రూ. 15 వేలు ఇవ్వాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్వ విద్యాలయాలలో పీహెచ్డీ చేస్తున్న పరిశోధన విద్యార్థులకు నెలకు 15 వేలు ఫెల్లోషిప్ ఇవ్వాలని రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రికి ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యూత్ ఫెస్టివల్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రి మండపల్లి రాం ప్రసాద్ రెడ్డిని గురువారం పద్మావతి అతిధి గృహంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కలసి వినతి అందజేశారు. యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, అలాగే విద్యార్థుల ఖాతాలో కాకుండా కళాశాల యాజమాన్యం ఖాతాలో ఫీజు ఫీజు రియంబర్స్మెంట్‌లు చేర్చలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి పై సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, నరేంద్ర, రీసెర్చ్ స్కాలర్ మాధవ్ కృష్ణ, వీరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా కరెంటు .. ఆదమరిస్తే అంతే సంగతులు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** నిత్యం గ్రామస్తులు తిరిగే దారిలో దారికి అడ్డంగా అడ్డగోలుగా కరెంటు స్తంభాన్ని అమర్చిన ఘటన మండలంలోని బసవరాజు కండ్రిగ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలావున్నాయి. బసవరాజకండ్రిగ గ్రామంలో నుండి బీసీ కాలనీ కి వెళ్లే దారిలోని కూడలిలో స్థానిక విద్యుత్ అధికారులు గురువారం అడ్డగోలుగా కరెంటు స్తంభాన్ని అమర్చారు. ఈ దారిలో నిత్యం మోటారు సైకిల్, ట్రాక్టర్లు వెళ్తుంటాయి. ఈ దారిలో వచ్చి వెళ్లే గ్రామస్తులకు రాత్రుళ్ళు కొత్తగా మార్చిన విద్యుత్ స్తంభం కనబడకపోతే పరిస్థితి ఏమిటని స్థానిక మాజీ ఎంపీపీ మురళి వాపోయారు. స్థానిక విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాన్ని మార్చాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరుచున్నారు.

## శ్రీకాళహస్తి ఏడు గంగమ్మల కుంభాభిషేకంలో దేవస్థానం మాజీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు అనుబంధ ఆలయం ఏడు గంగమ్మ దేవాలయంలో మహా కుంభాభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం అధికారులు. అర్చకులు. భక్తులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఏడు గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ. చీరా, జాకెట్, గాజులు. పసుపు దారము ఆడబిడ్డ సారె సమర్పించి అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

**భక్తులకు అన్నదానం :** శ్రీకాళహస్తి భరద్వాజ తీర్థంలో కొలువు తీరిన అవధూత శివ శంకర్ వేణుగోపాల స్వామి 47వ ఆరాధన మహోత్సవంనీ శ్రీ సత్యవ్రత భాస్కర క్షేత్ర అన్న దాన ట్రస్ట్ గరికపాటి రమేష్ బాబు. గరికిపాటి చంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతపురం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన గరికపాటి సోదరులను అభినందనలు తెలియజేశారు.



## పేదలందరికీ మెరుగైన వైద్య సేవలులి డాక్టర్ అనూష



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాలలో చీలపల్లి గ్రామ పరిధిలో ఉచిత వైద్య సేవ కార్యక్రమాన్ని డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వము వైద్య రంగానికి పెద్దపీట వేసిందని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని ప్రభుత్వ ఆశయమని ఆమె తెలిపారు. ప్రతి ఇంటింటికి మెరుగైన వైద్య సేవలను అందించాలని చంద్రబాబు నాయుడు ముఖ్య ధ్యేయమని తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు, తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె ప్రజలకు సూచించారు. ప్రతి గ్రామంలో తమ, తమ, ఇంటిముంగిటే తమ సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులతో పాటు సూచనలు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు. చుట్టుపక్కల నీటిని నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలకు సూచించారు కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 70 మంది ఓపి ద్వారా అనేక రకాల పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో శిరీష, ఉమామహేశ్వరి, సుప్రియ, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## సూళూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమ వితరణ

**- రూ. 27 లక్షలతో ఫర్నిచర్‌తో సహా రెండు తరగతి గదుల నిర్మాణం**

**తడ/శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐమాప్) పరిశ్రమ వితరణతో సూళూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన రెండు తరగతి గదులను (డెస్కులు, బెంచీలతో సహా) ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి లాంఛనంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంకుమార్ కు అందచేశారు. ఈ కళాశాలలో విద్యావసతుల కొరతను గుర్తించిన పరిశ్రమ యాజమాన్యం, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 27 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన తరగతి గదులను నిర్మించి, అందులో అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. నూతన వసతుల ఏర్పాటుతో కళాశాల ఆవరణ సరికొత్త శోభను సంతరించుకోగా, ఈ కార్యక్రమంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, ఐమాప్ ప్రతినిధులు, శ్రీసిటీ ఫౌండేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇవామి మాట్లాడుతూ, శ్రీసిటీ పరిసర ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌళిక సదుపాయాలను మెరుగుపరచడానికి సహాయాన్ని అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐమాప్ వితరణను ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ఆవిర్భావం నుంచి శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా స్థానిక పరిశ్రమల సహకారంతో పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి, మౌళిక వసతుల పెంపుకు పెద్దపీట వేస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొన్నారు. సదుపాయాల పెంపుతో విద్యార్థులు సంఖ్య, విద్యా ప్రమాణాలు మెరుగైనట్లు పేర్కొన్న ఆయన, తమ సహకారాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని చెప్పారు. కాగా, ఐమాప్ సంస్థ ఇప్పటివరకు తమ సీఎస్సార్ చర్యల్లో విద్యాసంస్థల మౌళిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం 90 లక్షల రూపాయలు వెచ్చించింది. ఇది కాకుండా, శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కోసం అంబులెన్స్ ఏర్పాటు, తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కు మూడు డిజిటల్ తరగతి గదులు, స్టీల్ టెస్టింగ్ కోసం యూనివర్సల్ టెస్టింగ్ మిషన్ వితరణ, జిల్లా అగ్నిమాపక శాఖ వనరుల మెరుగుదలకు నిధులను ఖర్చు చేసింది.





## మొగళ్ళగుంట గ్రామంలో ప్రజాపోరు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మొగళ్ల గుంట గ్రామంలో ప్రజా పోరు పేరుతో ఇంటింటా ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు పేరుతో ఇంటింటా ప్రచార కార్యక్రమం నవంబర్ 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రజా పోరులో భాగంగా మొగలగుంట గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టడం కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కూరగాయలలు, నిత్యవసర వస్తువులు, వంట నూనెల ధరలు ఆకాశాన్ని వండుతున్నాయని అన్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు అదుపు చేయాలన అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువత నిరాశకు గురవుతున్నదని అన్నారు. సూపర్ సిక్స్ సహా ఎన్నికల వాగ్దానాలు అన్నిటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, పెంచలయ్య ,నాగమణి ,లక్ష్మమ్మ, శంకరమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని వెదురుకుప్పం ఎంపీడీవో అమర్నాథ్ అన్నారు. శుక్రవారం జక్కదొన సచి వాలయంలో గంటవారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, జక్కీ దాన సర్పంచ్ కావేరిల ఆధ్వర్యంలో గిరిజనులకుఅవగాహన కార్యక్రమం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, గిరిజనులు, ప్రజలు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం లింగాపురం గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రికార్డును తనిఖీ చేశారు.

## జియో టాగింగ్ పకడ్బందీగా నిర్వహించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** హౌస్ హెూల్డ్ జియో టాగింగ్ ఆన్లైన్ కార్య క్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. మం డలం లింగాపురం గ్రామంలో జరుగు తున్న హౌస్ హెూల్డ్ జియో టాగింగ్ ఆన్లైన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో బాలాజీ తనిఖీ చేశారు. అన్ని గ్రామాలలో గృహాల జియో టాగింగ్ కార్యక్రమం జరుగుతోందని దీనిని ఒకటి మహిగా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. యూనిక్ డిజబులిటీ ఐడి కార్డులు ప్రత్యేక ప్రతిభావంతులకు అందరి వద్దా ఉన్నాయా లేదా అని సర్వే కార్యక్రమాన్ని కూడా సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నిర్వహించాలన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు యూనిక్ ఐడి కార్డులు లేకుంటే ఆధార్ కార్డు, సదరన్ సర్టిఫికేట్ ఫోటో మొదలగు వివరాలతో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగస్తులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత వారికి యూడిఐడి కార్డు డౌన్లోడ్ అవుతుందన్నారు. ఎన్పీసీఐ ద్వారా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో అనుసంధానం చేస్తూ లింక్ చేసుకోవలసిందిగా గ్రామస్తులకు సచివాలయ సిబ్బంది సూచించాలన్నారు.

## రెండవ శనివారం అన్ని పాఠశాలలకు వర్కింగ్ డే

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సెలవు దినమైన రెండవ శనివారం స్కూల్లు నడుపుకునేందుకు అన్ని పాఠశాలలకు అనుమతులు రెండవ శనివారం అయినప్పటికీ ఈ శనివారం అన్ని పాఠశాలలకు వర్కింగ్ డే అని నాయుడుపేట మండలం రెండవ ఎంఈఓ మునిరత్నం తెలియజేశారు. ఈమధ్య వరసగా కురిసిన విపరీతమైన వర్షాలకు కొన్ని రోజులు పాఠశాలకు సెలవు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే కనుక ఆ సెలవు దినాలలో వెనకబడ్డ పాటలను పూర్తి చేసేందుకు ఇలా రెండవ శనివారం ఉపయోగించుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారని ఆయన ఆదేశానుసారం ఈ రెండవ శనివారం పాఠశాలలు నిర్వహించుకునేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

**- విద్యుత్ శాఖ అధికారి అనిల్ కుమార్**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఉపకేంద్ర పరిధిలోని ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు, అలాగే వజ్జావారిపాలెం కర్ర బల్లవోలు , ఉప కేంద్రాల పరిధిలో ఉదయం 11:30 గంటల నుండి 13:30 గంటల వరకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని ఏఈ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నట్లు అందువల్ల ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరమ్మతుల పనుల అనంతరం తిరిగి పునరుద్ధరిస్తామని ఆయన తెలియజేశారు. ఇది గమనించి వినియోగదారులు, ప్రజలంతా సహకరించాలని వదిలి మండల విద్యుత్ శాఖ అధికారి కోరారు.

# టీటీడీ పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ఐదుగురు సభ్యులు





**తిరుమల, మేజర్‌న్యూస్:**

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా శుక్రవారం ఉదయం ఐదు మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆలయం లోని గరుడాళ్వార్ సన్నిధి వద్ద పనబాక లక్ష్మీ, బోరా సౌరబ్, నృపనేని సదాశివరావు, జ్యోతుల నెహ్రూ, కృష్ణమూర్తి వైద్యనాథన్‌లు పాలకమండలి సభ్యులుగా ప్రమాణం చేశారు. టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అడిషనల్ ఈఓ అందజేశారు.




ఆలయం వెలుపల పనబాక లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పాలకమండలి సభ్యురాలిగా అవకాశం ఇచ్చారన్నారు. అనంతరం జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నా జీవితంలోనే చాలా అదృష్టవంతమైన రోజుగా చెప్పారు. ఆ దేవదేవునికి సేవ చేసే భాగ్యం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు.



# గోశాలను సందర్శించిన చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** అనంతరం టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు గోశాలను సందర్శించి నవనీత సేవలో పాల్గొన్నారు. నవనీత సేవలో శ్రీవారి సేవకులు చేస్తున్న సేవలను ఆయన పరిశీలించారు, ఏకాంత సేవకు వినియోగించే వెన్నను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు, గోపూజలో కూడా చైర్మన్ పాల్గొన్నారు. ఎస్వీ గోసాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లిలో మహా ప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కేర్ సెంటర్ , ఉచిత భోజనశాల, రిహాబిలిటేషన్ సెంటర్ కు భూమి పూజ చేసి శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. దామలచెరువు పంచాయతీ ఊటువంక గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజల ఇబ్బంది గమనించిన నాని యుద్ధ ప్రాతిపదికన గ్రావెల్, సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.చాలా కాలం నుంచి ఎదురుచూస్తూ ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు దిశగా రైల్వే అధికారులతో తాను చర్చిచానని త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని నాని ఊటువంక గ్రామస్తులకు తెలియజేశారు. తదుపరి గాదంకి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి దారి మార్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎన్‌డిఏ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు ఎర్రస్మగ్లర్లు అరెస్టు

## కారుతో సహా 23 దుంగలు స్వాధీనం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాజంపేట అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి,కారుతో సహా 23ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జీ.బాలిరెడ్డి సూచనల మేరకు కడప జిల్లా టాస్క్‌ఫోర్సు సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పీ.నరేష్ బృందం అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ శాఖా సిబ్బందితో కలసి కూంబింగ్ నిర్వహించారు. ఎస్ఆర్ పాలెం వద్ద శుక్రవారం కొంత మంది వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని హెచ్చరించి చుట్టు ముట్టగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా మిగిలిన వారు పారిపోయారు. వారిలో ఇద్దరికి కడప జిల్లాకు చెందిన వారుగాను, ఒకరిని తమిళనాడు రాణిపేట జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వారిని, దుంగలు,కారుతో పాటు తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. విచారణలో ఈ ముగ్గురు స్మగ్లర్లపై గతంలోనూ కేసులు ఉన్నట్లు గుర్తించారు.టాస్క్ ఫోర్సు సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# తూపిలిపాలెంలో సునామీ పరిశోధనా కేంద్రం ప్రారంభం



**వాకాడు/ కోట, మేజర్‌న్యూస్:**

నేషనల్ ఇన్సుట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాళెం వద్ద నిర్మించిన సునామీ పరిశోధన కేంద్రాన్ని శుక్రవారం కార్యదర్శి పృధ్వీ విజ్ఞాన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం డాక్టర్ ఎం రవిచంద్రన్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సునామీ కేంద్రం ద్వారా ప్రకృతి విపత్తులను ముందుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రధానంగా భూకంపం, సునామీ, తుఫాన్లు వచ్చే రాకను ముందుగానే ఈ కేంద్రం పసిగడుతుందన్నారు.



కోట మండలం చిట్టేడు గ్రామం వద్ద అడ్మినిస్ట్రేషన్ భవనాలు, పామంజి, వాగర్రు, తూపిలి పాళెం వద్ద సునామీ పరిశోధన యంత్ర పరికరాలు అమర్చడం జరిగిందన్నారు. ప్రకృతి విపత్తు లతోపాటు సముద్రంలో దొరికే మినరల్స్, ఖనిజాలు తదితరాలపై ఈ కేంద్రం పరిశోధన చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సముద్ర సాంకేతిక ప్రొఫెసర్ బాలాజీ రావ కృష్ణన్, డీప్ ఓషన్ మిషన్ డైరెక్టర్ ఎంవి రమణమూర్తి, ప్రొగ్రామ్ డెరెక్టర్ విజయకుమార్, ఛీఫ్ ఇంజినీర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## కరుణ నిలయంలో వయోవృద్ధులకు అన్నదానం



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** మొదటి పట్టణం దర్గావీధిలో బాస్ స్వచ్ఛంధ సేవా సంస్థ కార్యాలయప్రాంగణం కరుణని లయంలో వయోవృద్దులు,పిల్లలకు అన్నదానం నిర్వహించారు. కూరపాటి కరుణ కృపాదానమ్మ పంచమవర్ధంతి సందర్భంగా మనవడు, మనుమరాలి దాతృత్వంతో అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్యక్షులు యస్సీ,యస్టీ అట్రాసిటి కమిటి సభ్యులు కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ మాతల్లి పంచమవర్ధంతి సందర్భంగా మాసంస్థ సభ్యులతో కలసి అన్నదానం నిర్వహించడం వారి ఆత్మ సమ్మతిస్తుందని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ భాద్యులు యశ్వంత్ భావన బ్రదర్ బాబ్జి ఈద్గాయూత్ సభ్యులు షబ్బీర్ ఖాదర్ భాషా యజ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నూతన కమిటీ ఎన్నిక





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా శివ శంకర్ కార్యదర్శిగా తూర్పుంటి అభినీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్. శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు పాల్గొన్నారు. 11 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పైన నూతనంగా ఎన్నుకున్నటువంటి కమిటీ నిరంతరం ఉద్యమాలు చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు అదే విధంగా ఈ నెల 27 నుండి 30 వరకు విజయనగరంలో 49వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ చరిత్రను వివరిస్తూ ఏఐఎస్ఎఫ్ పనితీరును స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రసాద్, ముఖేష్, షాహిద్, రాజేష్, సాయి,శివ, చైతు, మోహన్ సల్మాన్ బాబి, రమేష్, అభి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సివి దిలీప్ నాయుడు జన్మదినం వేడుకలు




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నిజయోజకవర్గ తెలుగుదేశం యువ నాయకుడు. శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సివి నాయుడు తనయుడు ఎస్సివి దిలీప్ నాయుడు జన్మదినం సందర్భంగా టియెన్ ఎస్ ఎఫ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఎస్ సివి యూత్ లీడర్ చిట్టివేలు సుకుమార్ రాయల్ మిత్ర బృందం అధ్వర్యంలో బారి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు పాల్గొని కేక్ కట్ చేసారు. అభిమానులు బాణాసంచా పేల్చి వాళ్ళ అభిమానంని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టివేలు సుకుమార్ మిత్ర బృంద నాయకులూ గుణకాలు ఉదయ్. మోహన్. వెంకి. చంద్ర పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 600 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం



**గుడిపాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో రాసన పల్లె అటవీ ప్రాంతంలో ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు రాసనపల్లి అటవీ ప్రాంతంలో నాటు సారా కాస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ రామ్మోహన్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా, అక్కడే సారాయి తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను 600లీటర్లు ఊటను తమ సిబ్బందితో కలిసి ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు .దీనిపై సమగ్ర విచారణ జరిపి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి తెలిపితే, వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపోరును జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా సీపీఎం చేపడుతున్న ప్రజా పోరు ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం ప్రజాపోరు కరపత్రాలను, గోడ పత్రికలను సీపీఎం నేతలు ఆవిష్కరించారు. విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు. ఉచిత ఇసుక అమలు. నిత్యావసర ధరల తగ్గింపు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ. నిరుద్యోగ భృతి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ. ఉద్యోగుల తొలగింపు, మహిళలు, మైనార్టీలు, దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలి. పోలవరం నిర్వాసితులకు పరిహారం, రాజ్యాంగ వ్యతిరేక జమిలి ఎన్నికలు రద్దుపై సీపీఎం చేపడుతున్న ప్రజా పోరు ధర్నా కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని మణి పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాథం, అన్వర్ బాషా, భారతి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు మహిళ సంఘం సభ్యులను అక్షరాస్యులుగా చేద్దాం

### - తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్




**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలం వెలుగు సంఘ%శీ% సభ్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా చేద్దామని తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో శుక్రవారం వయోజన విద్యా వలంటీర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సురేంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో వెలుగు మహిళా సంఘాల్లో 340మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు. వయోజన విద్య ద్వారా వీరిని అక్షరాస్యులు చేయడానికి 34మంది వలంటీర్లను నియమించామన్నారు. వలంటీర్లు వారికి ప్రతి రోజూ సాయంత్రం రెండు గంటలు పాటు చదువు నేర్పాల్సి ఉంటుందన్నారు. అఆలతో మొదలుకుని సెల్ ఆపరేటింగ్ చేసే వరకు వారికి నేర్పించాలన్నారు. వయోజన విద్య ద్వారా చదువు నేర్చుకున్న వారికి వచ్చే ఏడాది మార్చి నెలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన సర్టిఫికెట్లు అందచేస్తామన్నారు. వెలుగు సంఘ సభ్యులకు సమాజంపై అవగాహన కల్పించడం, మోసాల నుంచి బయట పడటం కోసమే వారిని అక్షరాస్యులు చేస్తున్నామని ఎంపీడీవో సురేంద్రనాథ్ ఈ సందర్భంగా చెప్పారు. మహిళా సంఘ సభ్యులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు భాస్కర్. భారతి. సూపరింటెండెంటు మధుసూదన రెడ్డి. వెలుగు ఏరియా కో-ఆర్డినేటరు వనజాక్షి. ఏపీఎం గురుమూర్తి, సీసీలు. వలంటీర్లు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలు పరిష్కరించండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కై సిపిఎం ఆధ్వర్యంలో నవంబర్ 8 తేదీ నుండి 14 తేదీ వరకు ప్రజా పోరు కార్యక్రమాన్ని చేపట్టినట్లు నేడు సుందరయ్య నగర్ జరిగిన ప్రజా పోరు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీల అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.అధిక ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు కరెంటు చార్జీల బారాలు మోపడాన్ని తప్పు పట్టారు.మహిళలకు ఉచిత ఫ్రీ బస్సు పథకాన్ని ఆలస్యం కావడానికి ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యం కల్పించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 14వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి.సుబ్రమణ్యం, ఎస్ జె చంద్ర, జి.బాలసుబ్రమణ్యం, పి.సాయి లక్ష్మి, కే.వేణుగోపాల్, పి.చిన్న, పి.బుజ్జి, ఆర్.లక్ష్మి, పి. హేమలత, ఎం.నరేంద్ర, ఆర్.మల్లికార్జున రావు,పి.ముని రాజా, లోకేష్, తంజావూరు మురళి, బాలాజీ, డివైఎఫ్ఐ కార్యకర్తలు సోము, సురేష్ మహ్మద్, సోని, కార్తీక్, చందు, స్థానిక మహిళలు సుబరత్న, రమాదేవి, లక్ష్మి దేవి, అమ్మనమ్మ, శశి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద కొండా మారి గ్రామపంచాయతీ కోటూరు గ్రామ సమీపంలోని ఆరోగ్యం ది సాక్రెడ్ గ్రోవ్ లో మదనపల్లి కి చెందిన సత్సంగ్ ఫౌండేషన్ వారి స్వస్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో పెద్దకొండామారి వెంగళపల్లి చౌడేపల్లి గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వైద్య శిబిరాలు తరలివచ్చారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ ప్రసూతి వైద్య విభాగం దంత వైద్య విభాగం చెందిన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సత్సంగ్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ ముంతాజ్ అలీ (మధుకర్నాథ్ శ్రీ ఎం) జన్మదిన వారోత్సవాలలో భాగంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ది సాక్రెడ్ గ్రోవ్ ఆయుర్వేద వైద్య ఫిజిషియన్ డాక్టర్ సుజాత రామచంద్రన్ తెలిపారు. వైద్య శిబిరంలో దాదాపు 200 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారన్నారు. వైద్య పరీక్షలలో దంత వైద్య పరీక్షలు బీపీ షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లి నక్కలదిన్నె వద్ద స్థాపించిన స్వాస్థ్య హాస్పిటల్ నందు ఉచితంగా ప్రతిరోజూ అన్ని రకాల వైద్య సేవలతో అందిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత రామచంద్రన్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ నరేష్ స్వాస్థ్య హాస్పిటల్ వైద్యులు ఉమేష్ అంజామ్ కృష్ణ తేజ నిఖిల ఈశ్వరి పవన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుకాల అభిషేకంలో పాల్గొన్న భక్తులు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్దంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతులు సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

